**Eenadu**

# 54 మందికే గ్రూపు-2 (1999) మౌఖిక పరీక్షలు

ఈనాడు, హైదరాబాద్: సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి నిర్వహిస్తున్న గ్రూపు-2 (1999) మౌఖిక పరీక్షలకు 54 మంది మాత్రమే అర్హులుగా ఏపీపీఎస్సీ తేల్చింది. ఈ అభ్యర్థులకు మౌఖిక పరీక్షలను అక్టోబరు 19, 20 తేదీల్లో నిర్వహించబోతున్నారు. తొలుత వీరి సంఖ్య 317 వరకు ఉందని ఏపీపీఎస్సీ వర్గాలు పేర్కొన్నాయి. జాబితాను సైతం సిద్ధంచేసింది. వీరిలో కొందరు ఇంటర్వ్యూలకు హాజరు, గైర్హాజరై ఉండడం, ధ్రువపత్రాలు సరైనవి లేక అనర్హులై ఉన్నారని ఆలస్యంగా గుర్తించారు. వీరిని తొలగించినందున 54 మందికి మాత్రమే మౌఖిక పరీక్షలను నిర్వహించాల్సి ఉందని ఏపీపీఎస్సీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ జాబితాల రూపకల్పనలో ఏపీపీఎస్సీ పడరానిపాట్లు పడుతోంది.

## ఉద్యోగుల శాఖాపరమైన పరీక్షలు వాయిదా

ఉద్యోగులకు శాఖాపరమైన పరీక్షలను ఏపీపీఎస్సీ సోమవారం నుంచి గురువారం వరకు నిర్వహించాల్సి ఉంది. వర్షాల్ని దృష్టిలో ఉంచుకుని వీటిని వాయిదా వేశారు. వచ్చేనెల 3 నుంచి 6వ తేదీ వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తామని ఏపీపీఎస్సీ వర్గాలు వెల్లడించాయి.